# పగిడేరు వాగు వరద

**-పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**టీ మీడియా, అక్టోబర్ 29, కొణిజర్ల** :మండలం పరిధిలోని లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 12
సంచిక : 76
పేజీలు : 2
గురువారం, అక్టోబర్ 30, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# అప్రమత్తంగా ఉండాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్లు**

**టీ మీడియా, అక్టోబర్ 29, ఖమ్మం:**ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది



సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 18.5 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా



ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండండి

**-తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

**టీ మీడియా, ముదిగొండ అక్టోబర్ 29** :మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాలానుసారంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళకుండా చూడాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు ఈ సందర్భంగా పంద్రేగుపల్లి మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించారు అలాగే వ్యవసాయ పనులకు గాని, చేపలు పట్టుటకు గానీ, పశు వులను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని, పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాలని లేదా స్కూల్ లేదా గ్రామ పంచాయతీలో షెల్టర్ లలో ఉండాలని చాటింపు వేయించాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు అందరూ హెడ్ క్వార్టర్స్ లో ఉండండి మరియు సంబదిత లైన్ డిపార్ట్మెంట్ హెడ్ క్వార్టర్ లో ఉండి ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలియజేశారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానిమియా గ్రామ పంచాయతీ కార్యదర్శి తులసి రామ్ ఉన్నారు.

# అకాల వర్షాలు





**- కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం**

**దళారుల దందాలకు బలవుతున్న రైతులు.**

**టీ మీడియా, అక్టోబర్ 29, సింగరేణి (కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలో అకాల వర్షాలతో పత్తి పంటలు నీట మునిగాయి. రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీశాయి. పత్తి పంట పండించి ఆనందపడాల్సిన రైతులు

ఇప్పుడు వానలతో నిండిన పంటను చూస్తూ నిరాశతో ఉన్నారు. పత్తి తడిచి తేమ శాతం పెరిగిపోవడంతో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలు తేమ ఎక్కువగా ఉంది అనే పేరుతో రైతుల పత్తి కొనుగోలు చేయడానికి వెనుకాడుతున్నాయి. ఇదే అవకాశంగా చూసుకున్న దళారులు రైతుల వద్దకు చేరి తక్కువ ధరలకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ రేటు కంటే రూ.2000%-%రూ.3000 తక్కువ ధరకు పత్తిని తీసుకెళ్లి పెద్ద లాభాలు సంపాదిస్తున్నారు. తేమ ఉన్నా మేము తీసుకుంటాం అని చెబుతూ రైతులను ఒత్తిడికి గురి చేస్తున్నారు.
మా పంటకు పెట్టిన పెట్టుబడులు మందం కైనా

## పత్తి రైతుల కష్టాలు

అమ్మలేకపోతున్నాం అని , సీసీఐ కొనుగోలు చేయకపోవడంతో దళారుల చేతిలో చిక్కుకుపోతున్నాం అని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమ శాతాన్ని కొంచెం సడలించి రైతులకు ఉపశమనం కల్పించాలని రైతులు కోరుతున్నారు. లేదంటే కష్టపడి పండించిన పత్తి నేలమట్టం కావడమే కాకుండా రైతుల అప్పులు మరింత పెరిగే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.పంటను పండించి కూడా తగిన ధర దక్కని రైతు పరిస్థితి ఆవేదన కలిగిస్తోంది. ఒకప్పుడు రైతే దేశానికి వెన్నెముక అన్న మాట గర్వంగా వినిపించినా, ఇప్పుడు ఆ వెన్నెముకపై తేమ, దళారులు, సీసీఐ నిర్లక్ష్యం భారమై నలుగుతోంది. ఇకనైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమ శాతాన్ని సడలించి రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించి రైతుల ఆదుకోవాలని పలువురు సూచిస్తున్నారు.



## పట్టాలపైకి వరద నీరు

**-గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత**

**టీ మీడియా,29, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బుధవారం జోరుగా వాన నేపథ్యంలో డోర్నకల్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్లలో పట్టాల పైకి వరద నీరు భారీగా చేరుకుంది. డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. అదేవిధంగా సికింద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. వర్షాల కారణంగా ఈ రెండు రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# తుఫానుతో నీట మునిగిన పత్తి ,వరి, మిరప తోటలు



## కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు

## ప్రధాన రహదారులు జలమయం

## రాకపోకలకు ఇబ్బందులు

**టీ మీడియా,29, సింగరేణి (కారేపల్లి) :** తుఫాన్‌తో గురువారం కారేపల్లి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. రహదారుల వద్దా వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కారేపల్లి నుండి ఇల్లందు వెళ్లే ప్రధాన రహదారిలో వాగు పొంగటంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలలోని పిల్లలకు వరద నీరు చేరింది సైడ్ కాలువలు పొరలి పొంగటంతో రహదారులన్నీ నీట మునిగాయి. పత్తి ,మిర్చి, వరి పొలాలు నీట మునగటంతో రైతులు ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నారు. వరి పొలాలు నీట మునిగి కిందపడిపోయాయి. గాలి వానతో మిరప తోటలు నేలకొరిగాయి. గాలితో కూడిన వర్షం రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వంమే ఆదుకోవాలని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గాలితో కూడిన వర్షం రావటంతో చెట్లు విరిగటం, విద్యుత్ స్తంభాలు పడిపోవటం జరిగింది. పోలంపల్లిలో పెద్దచింత చెట్టు కూలి విద్యుత్ వైర్లపై పడిరది. దీంతో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. గ్రామంలో అంధకారం చోటుచేసుకుంది. మాదారం పెద్దచెరువుకు కుంట నుండి వచ్చే వరద నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండటంతో రహదారి గుంటలు పడటంతో పాటు పక్క ఉన్న పంట పోలాలు మేటవారాయి.



**అధికారుల హెచ్చరికలు**

కారేపల్లి రూరల్ సీఐ నూనావత్. సాగర్, ఎస్ఐలు బైరు.గోపి, సాయిన్నీ.నవిత, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి రహదారుల వెంట పొంగిపొర్లుతున్న వాగుల దగ్గర గస్తీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, రోడ్ల పక్కన ఉన్న కరెంటు స్తంభాలను తాకరాదని, వాగుల, అలుగుల, కాలువలు, చెరువుల దగ్గర ప్రజలు చేపలు పట్టకూడదని,రహదారులు మీద వాగులు పొంగిపొర్లుతున్నప్పుడు వాటిని దాటకూడదని, ప్రయాణాలు చేయవద్దని హెచ్చరించారు. ఏదైనా అవసరం ఉంటే గ్రామపంచాయతీ సిబ్బందికి గాని పోలీసు సిబ్బందికి గాని తెలియజేయాలని చెప్పారు.



## నేడు జమిలి సంస్మరణ సభకు సీపీఐ(ఎం) నేతలు రాక

**టీ మీడియా, అక్టోబర్ 29, సింగరేణి (కారేపల్లి):**
తెలంగాణరాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి మూడ్ జమిలి సంస్మరణ కార్యక్రమం గురువారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో జరగనుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు నరేంద్ర తెలిపారు.



## అలుగు పారుతున్న పాలేరు జలాశయం

**టీ మీడియా, అక్టోబర్ 29, కూసుమంచి :** పాలేరు జలాశయం పూర్తిగా (23 అడుగులు) నిండి మండలంలోని నాయకన్ గూడెం గ్రామం వద్ద గేట్లు, కట్ట పైనుండి వరద నీరు పాడటంతో అలుగు పారుతుంది.

**జలశయం పరిశీలన...**

ఐబీ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు బుధవారం పాలేరు జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ మంగళపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌ను నిలిపి వేశామన్నారు. గాడ్ బోల్ గేట్స్ ఓపెన్, ఎస్కేప్ గేట్లు ఓపెన్ చేసామన్నారు. జిల్లాలో జలాశయాలు పరిశీలిస్తున్నాం, ఎప్పటికప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ, అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నామని తెలిపారు. జలాశయానికి వచ్చిన వరద నీరు కిందికి వదులుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ తేజావత్ వెంకట్రాం, ఈఈ రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.



# వాగులో కొట్టుకుపోయిన డీసీఎం

## -డ్రైవర్ గల్లంతు

**టీ మీడియా, అక్టోబర్ 29, కొణిజర్ల :** తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్ల ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు –ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు.అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు. దీంతో డీసీఎం నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నీటిలో గల్లంతు అయ్యాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జెడ్పీ సీఈవో దీక్షారైనా
- పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు

**టీ మీడియా, అక్టోబర్ 29, కామేపల్లి**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో దీక్షారైనా సూచించారు. తుఫాను ప్రభావంతో బుధవారం తెల్లవారు జాము నుంచి కురిసిన కుండపోత వర్షానికి కామేపల్లి మండలంలో పాత లింగాల చెరువు, బండిపాడు బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు నీటితో నిండి పరవళ్లు తొక్కడంతో ఖమ్మం జిల్లా కొత్త లింగాల – మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని చెరువుల కుంటలు అలుగులు పడి ప్రవహిస్తున్నాయి. వరద పరిస్థితిని ఖమ్మం జెడ్పీ సీఈవో దీక్ష రైనా, కారేపల్లి సర్కిల్ సిఐ నునావత్ సాగర్, తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్ తదితరులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రజా జాగ్రత్త కోసం ప్రత్యేకంగా ప్రమాదం ఉన్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టిన అధికారులు కాపలా కాస్తున్నారు. ఏదిఏమైన అవసరం ఉన్నా చోట పెద్ద బిడ్జీలు నిర్మిస్తే అధికారులు కాపలా కావాల్సిన అవసరం ఉండదు. ప్రయాణికులు ఇబ్బంది పడారు. ప్రభుత్వం, అధికారులు స్పందించాల్సినా అవసరం ఎంతైనా ఉంది.



## జమిలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**టీ మీడియా, అక్టోబర్ 29, సింగరేణి (కారేపల్లి):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి మూడ్ జమిలి ఇటీవల ఉసిరికాయలపల్లిలో మృతి చెందటంతో జమిలి కుటుంబాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గురువారం పరామర్శించారు. జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబసభ్యులైన మొదటి కుమారుడు మూడ్ శోభన్‌ను రెండో కుమారుడు ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్, కోడలు మాజీ ఎంపీటీసీ మూడ్ జ్యోతి, చిన్న కుమారుడు రవిలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ పాండ్యా నాయక్ , పెద్దబోయిన ఉమాశంకర్, భాగం రూప నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్, బానోత్ బన్సీలాల్, బానోత్ పద్మా రాందాస్, బానోత్ పద్మా మోహన్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్ నాయక్, భూక్యా మోతీలాల్, వాంకుడోత్ హనుమంతు, భూక్యా ప్రసాద్, జాల సాంబ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం

**టీ మీడియా, అక్టోబర్ 29, సింగరేణి (కారేపల్లి) :** విద్యార్థులు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపోదించుకోవాలని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం కారేపల్లి కస్తూర్భాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇన్కైర్ అండ్ ఇగ్నిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయం పాలన ఎంతో అవసరమన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగ వచ్చున్నారు. మోటీవెటర్లు డీ.రంజీత్, డీ.సుధాకర్‌లు మాట్లాడుతూ పాజిటీవ్ థింకింగ్, టైం మేనేజ్‌మెంట్, లక్ష్య నిర్ధేశం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జీ. ఝాన్సీసౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఉపాధ్యాయులు జీ. అన్నపూర్ణ, బీ.రమ, బీ.వసంత, ఎండీ.షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- పంట నష్టంపై వ్యవసాయ శాఖ

**అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి**

- కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల

**టీ మీడియా, అక్టోబర్ 29, ఖమ్మం**

మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, చేలల్లో ఉన్న పత్తి రైతులు సేకరించే దశలో తుఫాన్ ప్రభావంతో చేతికి అందే దశలో పత్తి తడిచి నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో ఉన్న పత్తిని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచన చేశారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తుఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి, వరి, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు. సీసీఐ కేంద్రాల్లో మార్కెట్ యార్డ్‌లో ఉన్న పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను మంత్రి తుమ్మల అప్రమత్తం చేశారు. ఖమ్మం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశా నిర్దేశం చేశారు. రైతులు వ్యవసాయ కూలీలు వాగులు, వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు కాపరులు అప్రమత్తంగా ఉండాలని, దెబ్బతిన్న కల్వర్టులు, వాగులు పొంగుతున్నలో లెవెల్ కాజ్ వేల వద్ద స్థానిక పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలిపారు. వర్షాలు తగ్గాక పూర్తి స్థాయిలో పంట నష్టం వివరాలు అందాక ప్రభుత్వం రైతులని ఆదుకుంటుందని మంత్రి తుమ్మల తెలిపారు.